క్లుప్తంగా

హిందువుల్లో ఐక్యత పెంచాలి



మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

ఎలిగేడు: హిందువుల్లో ఐక్యత పెంచాల్సిన అవసరం అందరిపై ఉందని ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా నాయకుడు దామెర సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ధూళికట్ట గ్రామంలో ఆర్‌ఎస్‌ఎస్ స్థాపనలో భాగంగా సమావేశం నిర్వహించారు. చీమల భూమేశ్, భూసారపు విజయ్‌కుమార్, మిట్ట శ్రీధర్‌బాబు, పులి తిరుపతిగౌడ్, ఉమేశ్, బత్తిని శ్రీనివాస్, మెండా సాగర్‌యాదవ్, ఎల్లయ్యగౌడ్, తిలక్‌గౌడ్, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: హిందుత్వ జీవన విధానం విశ్వశాంతికి ఆధారమని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన వక్త భానుచందర్ అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ బీఎంఎస్ కార్యాలయంలో నిర్వహించిన ఆర్‌ఎస్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బాలయ్య, దిలీప్, సారంగపాణి, నరహరి, రాజిరెడ్డి, సత్తయ్య, మూకిరి రాజు, శశికుమార్, శ్రీనివాస్, కుమార్‌గౌడ్, శంకర్, లింగంనాయక్, నాగేందర్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుల వ్యవస్థ నిర్మూలనకు పాటుపడదాం



మాట్లాడుతున్న వెంకన్న

రామగిరి: మహాత్మా జ్యోతిరావుపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ స్ఫూర్తితో కుల నిర్మూలనకు పాటుపడదామని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆకుల వెంకన్న అన్నారు. సోమవారం సెంటినరికాలనీలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రాసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుల నిర్మూలన అవగాహన సదస్సులో మాట్లాడారు. సీపీఐ జిల్లా నాయకుడు అశోక్, డివిజన్ నాయకులు పులిపాక రమేశ్, రాజనర్సు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అంటరానితనం నిర్మూలనపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

ముత్తారం: పోతారంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంటరానితనం నిర్మూలనపై స్థానికులకు అధికారులు అవగాహన కల్పించారు. ఏఎస్సై సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి సతీశ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సన్మానం



వెంకటేశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

జూలపల్లి: మండల కేంద్రానికి చెందిన నిరుపేద నేత కార్మికుడు దేవసాని రాజేశం, లక్ష్మి కుమారుడు వెంకటేశ్ గ్రూప్–2 పోటీ పరీక్షలు రాసి ఉద్యోగం సాధించగా.. సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, పద్మశాలీ సంఘ నాయకులు సన్మానించారు. స్థానిక మార్కండేయస్వామి ఆలయం వద్ద వెంకటేశ్‌ను శాలువాలతో సత్కరించి అభినందించారు. వెంకటేశ్ చిన్నతనంలోనే తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా.. తల్లి లక్ష్మి కాయాకష్టం చేసి చదివించింది. గెజిటెడ్ స్థాయి ఉద్యోగం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడు. మేరుగు రమేశ్, కొడూరి మహేశ్, దీకొండ ఆంజనేయులు, సంబారి ఆంజనేయులు, ప్రదీప్‌కుమార్ తదితరులున్నారు.

ఆశ్రమ వృద్ధులకు అన్నదానం



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 21వ డివిజన్ వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఈపీ ఆపరేటర్ ఎండీ అబిబ్ పుట్టిన రోజు పురస్కరించుకొని సోమవారం అన్న ప్రసాద వితరణ చేశారు. సీతారాంరెడ్డి, పెంట రాజుప్రసాద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు

పెద్దపల్లిరూరల్: అందుగులపల్లి గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మను నిమజ్జనం చేసేందుకు నర్సయ్య కుంటను శుభ్రం చేశారు. కుంటలో చెత్తాచెదారం పేరుకుపోయి బతుకమ్మ నిమజ్జనం చేయలేని పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ సిబ్బంది వాటిని తొలగించేందుకు పడుతున్న ఇబ్బందులను చూసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌస్‌మియా, యాదవ సంఘం నాయకుడు కారె శ్రీనివాస్ తదితరులు ముందుకొచ్చి చెత్తను తొలగించడంలో సహకరించారు.

అంబరం.. పూల సంబరం

జిల్లాలో సోమవారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. మహిళలు ఉదయం బతుకమ్మను పేర్చి సాయంత్రం ఆడి పాడారు. రామ రామ రామ ఉయ్యాలో.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. ఒక్కేసి పువ్వేసి చందమామ.. చిత్తు చిత్తుల బొమ్మ.. ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మా అంటూ పాటలు పాడుతూ.. ఆడుతూ మహిళలు, యువతులు, చిన్నారులు సందడి చేశారు. అనంతరం చెరువులు, వాగులు, నదులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. సద్దులు వాయినంగా ఇచ్చి పుచ్చుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్



పాలకుర్తి: కురుమపల్లిలో..



సుల్తానాబాద్: 7 ఫీట్ల బతుకమ్మతో సుల్తానాబాద్‌లోని గొల్లపల్లికి చెందిన బండ మాధవి



జూలపల్లిలో..



కాల్వశ్రీరాంపూర్: మొట్లపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ధర్మారంలో..



మంథనిలోని తమ్మి చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న మహిళలు



ఎలిగేడు: ధూళికట్టలో..



జ్యోతినగర్: బతుకమ్మ పేర్చుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్



జ్యోతినగర్: ఎన్టీపీసీ పీటీఎస్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



యైటింక్లయిన్‌కాలనీ: హనుమాన్‌నగర్‌లో..



రామగిరి: ఆడుతున్న ఆర్జీ–3, ఏపీఏ జీఎం దంపతులు నరేంద్ర అలివేణి సుధాకర్‌రావు, వెంకటలక్ష్మి నాగేశ్వరరావు



కమాన్‌పూర్‌లో..



ఓదెల: కొలనూర్‌లో..



ఫెర్టిలైజర్‌సిటీలో..



పెద్దపల్లిరూరల్: జర్మనీలోని హనోవర్‌లో బతుకమ్మ ఆడుతున్న తెలుగు ఆడపడుచులు

అమ్మా.. భవాని..

దేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా 8 రోజులుగా అమ్మవారు పూజలందుకుంటోంది. సోమవారం సరస్వతి మాతగా దర్శనమిచ్చారు. కుంకుమ పూజలు, అన్నదానాలు, హోమాలు, పల్లకి సేవ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులు, మండప నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్



కాల్వశ్రీరాంపూర్‌లో హోమం



రామగుండం: ఎల్లంపల్లిలో స్వాములతో బీఆర్‌ఎస్ నాయకుడు కౌశికహరి



కమాన్‌పూర్‌లోని సుభాష్‌నగర్‌లో అక్షరాభ్యాసం



రామగిరి: రత్నాపూర్‌లో మాజీ సర్పంచ్ ప్రతిమ-పీవీరావు దంపతుల పూజలు



ముత్తారంలో సరస్వతి అవతారంలో దుర్గాదేవి



జూలపల్లి: సరస్వతి మాతగా భక్తులకు దర్శనం



ఫెర్టిలైజర్‌సిటీ: రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో సరస్వతి అవతారంలో అమ్మవారు



సుల్తానాబాద్‌లోని పూసాలలో భక్తుల పూజలు



సుల్తానాబాద్‌రూరల్: కనుకులలో అక్షరాభ్యాసం



సుల్తానాబాద్‌లో బతుకమ్మతో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

గౌరమ్మ సంతోషంగా తిరిగి రావాలి

సుల్తానాబాద్: ప్రజలు సంతోషంగా గడిపేలా గౌరమ్మ తిరిగివచ్చి దీవించాలని పెద్దపల్లి శాసన సభ్యుడు చింతకుంట విజయరమణారావు అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని చెరువు వద్ద నిమజ్జనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ రమేశ్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాజుల లక్ష్మి, వైస్ చైర్మన్ బిరుదు సమత, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అన్నయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, బిరుదు కృష్ణ, గాజుల రాజమల్లు, అమిరిశెట్టి తిరుపతి, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: గర్రెపల్లి చెరువును పర్యాటక కేంద్రంగా మార్చుతామని ఎమ్మెల్యే విజయరమణారావు హామీ ఇచ్చారు. గర్రెపల్లి చెరువు వద్ద దాతల సాయంతో నిర్మించిన శివుని విగ్రహం, బతుకమ్మ ఘాట్‌ను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించి మాట్లాడారు. దాతల సాయంతో చెరువు ప్రాంతంలో ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు స్థానికులకన్న రమేశ్‌గౌడ్, ఆసరి రాజయ్య తదితరులు శివుని విగ్రహం, బతుకమ్మ ఘాట్ నిర్మించడం అభినందనీయమన్నారు. దీనిద్వారా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుందని ప్రశంసించారు. ఏఎంసీ చైర్మన్ ప్రకాశ్‌రావు, ప్రతినిధులు అజయ్‌గౌడ్, పులి వెంకటేశం, వీరగోని రమేశ్, కల్లెపల్లి జాని, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

కంకణం కట్టలేదని పూజారిపై దాడి

గోదావరిఖని: తల్లికి కంకణం కట్టలేదని పూజారిపై దాడి చేసిన కేసులో స్థానిక శివాజీనగర్‌కు చెందిన తోట వేణును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు వన్‌టౌన్ ఎస్‌ఐ రమేశ్ తెలిపారు. దేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా రాగినేడు గ్రామానికి చెందిన పూజారి రాజేశ్వరరావు శివాజీనగర్ దుర్గామాత మండపంలో పూజలు నిర్వహిస్తున్నాడు. ఆదివారం పూజా సమయంలో కంకణం కట్టమని అయ్యగారిని అడగగా.. భవానీల వద్ద కంకణాలున్నాయని, వారిని కలిసి కట్టుకోమని సూచించాడు. ఇది నచ్చని ఆమె కుమారుడు వేణుకు విషయాన్ని చెప్పింది. లడ్డు శివను వెంటపెట్టుకొని వచ్చి సోమవారం దుర్గాదేవి మండపం వద్దకు వెళ్లి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అయ్యగారిని పక్కనే ఉన్న గదిలోకి రమ్మన్న తోట వేణు.. తాంబాలం పళ్లెంతో అయ్యగారి తలపై కొట్టాడు. పూజారి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేశారు. లడ్డు శివ పరారీలో ఉన్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆలయ నిర్మాణం పరిశీలన

పాలకుర్తి: బసంత్‌నగర్ రైల్వేఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో రాజీవ్ రహదారి ఫోర్‌లైన్ రోడ్డు పక్కన చేపట్టిన దారి మైసమ్మ ఆలయ నిర్మాణాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం పరిశీలించారు. సమీప ప్రాంతాల ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి కేంద్రమైన ఈ ఆలయ సందర్శన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల ఇన్‌చార్జి ముక్కెర శ్రీనివాస్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

పూజలు..

జ్యోతినగర్: స్థానిక కృష్ణానగర్, అన్నపూర్ణకాలనీల్లో హిందూ యువవాహిని ఏర్పాటు చేసిన దుర్గా దేవి సన్నిధిలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

ఓదెల: మండలంలో 12 ఎంపీటీసీ స్థానాలు, 22 పంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారైనట్లు ఎంపీడీవో తిరుపతి సోమవారం తెలిపారు. ఎంపీటీసీ స్థానాల్లో గోపరపల్లె బీసీ జనరల్, కొలనూర్ బీసీ మహిళ, నాంసానిపల్లె బీసీ మహిళ, కనగర్తి జనరల్, ఓదెల–2 జనరల్, ఓదెల–1 జనరల్ మహిళ, కొమిర జనరల్, మడక ఎస్సీ జనరల్, జీలకుంట జనరల్, పొత్కపల్లి ఎస్సీ మహిళ, గుంపుల బీసీ జనరల్, శానగొండ జనరల్ మహిళకు కేటాయించారు. సర్పంచుల స్థానాల్లో అబ్బిడిపల్లి జనరల్, బాయమ్మపల్లి జనరల్ మహిళ, బీమరిపల్లి బీసీ జనరల్, గోపరపల్లె బీసీ మహిళ, గూడెం బీసీ జనరల్, గుంపుల బీసీ మహిళ, గుండ్లపల్లి బీసీ మహిళ, హరిపురం జనరల్ మహిళ, ఇందుర్తి జనరల్, జీలకుంట జనరల్ మహిళ, కనగర్తి బీసీ జనరల్, కొలనూర్ ఎస్సీ జనరల్, కొమిర బీసీ జనరల్, మడక ఎస్సీ జనరల్, లంబాడితండా ఎస్టీ జనరల్, నాంసానిపల్లె జనరల్, ఓదెల జనరల్, పిట్టలఎల్లయ్యపల్లె జనరల్, పొత్కపల్లి ఎస్సీ మహిళ, రూపునారాయణపేట జనరల్ మహిళ, శానగొండ బీసీ జనరల్, ఉప్పరపల్లె బీసీ మహిళ.

సింగరేణి వార్తలు

దసరా పండుగ రోజును మార్చాలి



అధికారులకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గోదావరిఖని: దసరా పండుగను అక్టోబర్ 3న నిర్వహించుకునేలా మార్చాలని ఏఐటీయూసీ నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. సోమవారం ఆర్జీవన్ ఏరియాలో అన్ని గనులపై నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించి గని అధికారులకు వినతిపత్రం అందజేశారు. సిద్ధమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, బోగ సతీశ్‌బాబు, గండి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవు సింగరేణిలో మార్చాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్జీ–2 ఏరియాలో నిరసన తెలిపారు. ఎల్.ప్రకాశ్, జిగురు రవీందర్, అన్నారావు, శ్యాంసన్, సాంబశివరావు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న అధికారులు

గోదావరిఖని: బదిలీపై వెళ్తున్న అధికారిని సోమవారం ఘనంగా సన్మానించారు. ఓసీపీ–1 బేస్ వర్క్‌షాప్‌లో పని చేస్తూ ఓసీపీ–3కి వెళ్లిన ఎస్‌ఈ ఎండీ అజీజ్‌ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ప్రాజెక్టు అధికారి రాజశేఖర్, ఇంజినీర్ ఉదయ్‌భాస్కర్, హెచ్‌వోడీ సత్యనారాయణ, యూనియన్ నాయకులు జక్కుల దామోదర్, సదానందం, నక్క రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోండి

రామగిరి: సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.బలరామ్ ఆదేశాల మేరకు హైదరాబాద్‌కు చెందిన ఒమేగా హాస్పిటల్ ఆధ్వర్యంలో గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో అక్టోబర్ 5న సూపర్ స్పెషాలిటీ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్జీ–3 అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సీపీఆర్‌ఎంఎస్ మెడికల్ కార్డు ఉన్న మాజీ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తహసీల్ కార్యాలయ భవన నిర్మాణానికి కసరత్తు

రామగుండం: కార్పొరేషన్ ప్రజల సౌకర్యార్థం రాజీవ్ రహదారి రామగుండం బైపాస్ రోడ్డు వద్ద ఉన్న తహసీల్ కార్యాలయాన్ని మరో చోటుకు తరలించేందుకు అధికారులు నిర్ణయించారు. జిల్లా నిధులు రూ.87లక్షల అంచనా వ్యయంతో ఆధునిక హంగులతో భవన నిర్మాణానికి రామగుండం ఫేజ్–1లో భాగంగా పనులను చేపట్టేందుకు మున్సిపల్ కార్పొరేషన్ ప్రకటించింది. ఈనెల 23 నుంచి అక్టోబర్ 4 మధ్య బిడ్‌ల దాఖలుకు గడువు విధించింది. నూతన భవన నిర్మాణానికి మున్సిపల్ కార్యాలయం కాంప్లెక్స్, సాయిలీల రెసిడెన్సీ ఎదుట స్థలాల్లో ఏదో ఒక స్థలాన్ని ఎంపిక చేయనున్నట్లు అధికార యంత్రాంగం వెల్లడించింది. అంతర్గాం తహసీల్ కార్యాలయానికి పక్కా భవన నిర్మాణానికి రూ.50లక్షల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ స్థలాన్ని సైతం గుర్తించిన విషయం తెలిసిందే. ఏదేమైనా మారుతున్న అవసరాలకనుగుణంగా ఆధునిక పరిజ్ఞానం, హంగులతో కూడిన తహసీల్ కార్యాలయాలకు పక్కా భవన నిర్మాణాలతో నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన రెవెన్యూ సేవలు అందనున్నాయి.



రామగుండం తహసీల్ కార్యాలయం